
అదిగో.. జగనన్న


జగనన్న కోసం వికలాంగులు


వైఎస్సార్ సీపీ జెండా రంగులతో యువకులు

చిన్నబోయిన సూరీడు

కురిచేడు: భానుడి ప్రతాపం వైఎస్ జగన్మోహనడిపై ప్రజలకున్న అభిమానం ముందు తలవంచింది. సిద్ధం బస్సు యాత్ర సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి దర్శి మండలంలోని వెంకటాచలంపల్లి నుంచి సోమవారం బయల్దేరి కురిచేడు మీదుగా పల్నాడు జిల్లా వినుకొండకు వెళ్లారు. బస్సు యాత్ర కురిచేడు వచ్చే సరికి సరిగ్గా మధ్యాహ్నం ఒంటి గంట అయింది. భానుడు ఆగ్రహంతో ఊగిపోతున్నాడు. అయినా సరే మహిళలు, చిన్నారులు, వికలాంగులు ఎండను సైతం లెక్క చేయకుండా మిద్దెలు, మేడలు ఎక్కి జగన్మోహన్‌రెడ్డికి అభివాదం చేసి తమ అభిమానం చాటుకున్నారు. చిన్నారులను వారి తల్లిదండ్రులు భుజాలపైకి ఎత్తుకుని జగన్మోహనరెడ్డిని చూపించారు. యువకులు పార్టీ రంగులు ముఖానికి, శరీరానికి వేసుకుని నృత్యాలు చేశారు. రోడ్లనిండా మహిళలు, విద్యార్థినులు, చిన్నారులు, అభిమానులు తమ అభిమాన ఆత్మబంధువు రాకను స్వాగతిస్తూ పూలవర్షం కురిపించారు.


సీఎంపై పూలు చల్లేందుకు సిద్ధంగా ఉన్న మహిళలు

చెంచయ్యపై టీడీపీ వర్గీయుల దాడి


చెంచయ్యకు అయిన గాయం

బేస్తవారిపేట: మండలంలోని సలకలవీడులో టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి ముదిరాజ్ కులానికి చెందిన బొమ్మన చెంచయ్య చేరాడని టీడీపీ వర్గీయులు దాడి చేసి గాయపరిచిన సంఘటన సోమవారం జరిగింది. చెంచయ్య మొదటి నుంచి టీడీపీ సానుభూతిపరుడు. ఇతను వైఎస్సార్ సీపీకి చెందిన బిక్కా రామంజనేయరెడ్డితో సన్నిహితంగా ఉంటూ ఆదివారం మేమంతా సిద్ధం సభకు వచ్చాడు. ఈ నేపథ్యంలో చెంచయ్య తమ్ముడు బ్రహ్మయ్య ఆటోలో ఉన్న సమయంలో టీడీపీ కార్యకర్త సాగినబోయిన చందు పూటుగా మద్యం తాగి, నీ వల్ల గ్రామంలో టీడీపీ కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరుతున్నాయంటూ బూతులు తిడుతూ దాడి చేశాడు. చెంచయ్య గతంలో అనారోగ్యంతో కడుపునకు ఆపరేషన్ చేయించుకున్నాడు. చందు రాళ్లతో, కాళ్లతో దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. కంభం ప్రభుత్వ వైద్యశాలకు 108లో తరలించారు. పోలీసులు కఠిన చర్యలు తీసుకుని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా, నిందితులను కఠినంగా శిక్షించాలని బాధితులు కోరుతున్నారు.

వైఎస్సార్ సీపీ శ్రేణుల్లో కదనోత్సాహం

- సీఎం సభ విజయవంతం కావడంతో పార్టీ శ్రేణుల్లో జోష్
- ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే అన్నా రాంబాబు


ప్రజలకు అన్నా రాంబాబును పరిచయం చేస్తున్న సీఎం వైఎస్ జగన్

మార్కాపురం/కొనకనమిట్ల: మార్కాపురం నియోజకవర్గంలోని కొనకనమిట్ల జంక్షన్‌లో ఆదివారం సాయంత్రం నిర్వహించిన సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మేమంతా సిద్ధం బహిరంగ సభ విజయవంతం కావడంతో వైఎస్సార్ సీపీ శ్రేణుల్లో నూతనోత్సాహం నెలకొంది. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల నుంచి పార్టీ కార్యకర్తలతోపాటు సామాన్య ప్రజలు సైతం స్వచ్ఛందంగా సభకు హాజరై సీఎం ప్రసంగాన్ని ఆద్యంతం ఆసక్తిగా విన్నారు. గడిచిన ఐదేళ్లలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సీఎం వైఎస్ జగన్ వివరించినప్పుడు ప్రజలంతా కరతాళ ధ్వనులతో మద్దతు తెలిపారు. కాగా సీఎం సభను విజయవంతం చేసిన పార్టీ శ్రేణులు, ప్రజలకు మార్కాపురం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి ఇదే ఉత్సాహంతో కృషి చేయాలని కోరారు.

క్లుప్తంగా

ఉపాధి కూలీ మృతి


కాశయ్య మృతదేహం వద్ద స్థానికులు

తర్లుపాడు: గుండెపోటుతో ఉపాధి హామీ కూలీ మృతి చెందిన సంఘటన మండలంలోని మంగలకుంటలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం మేరకు.. డి.పెద్దకాశయ్య(62) ఉదయం ఉపాధి హామీ పనులకు హాజరయ్యాడు. పని చేస్తున్న క్రమంలో ఒక్కసారిగా కుప్పకూలి కిందపడ్డాడు. తోటి కూలీలు 108కు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది కాశయ్యను పరిశీలించి మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతదేహాన్ని ఎంపీడీఓ చంద్రశేఖర్ సందర్శించి నివాళులర్పించారు.

రెండు కుటుంబాల ఘర్షణ

- ఏడుగురికి గాయాలు

కంభం: ఇరుకుటుంబాల మధ్య జరిగిన ఘర్షణలో ఏడుగురికి గాయాలైన సంఘటన మండలంలోని తురిమెళ్లలో సోమవారం జరిగింది. వివరాలు.. తురిమెళ్లలో నివాసం ఉంటున్న మాజీ సైనికుడు గోళ్ల సుబ్బారావు ఇంట్లోని ఏసీ వాటర్ పైపు పక్కనే ఉన్న గోళ్ల వెంకటరాజు ఇంటి వైపునకు పెట్టిన నేపథ్యంలో ఇరువురి మధ్య వివాదం జరిగి అది ఘర్షణగా మారింది. ఈ ఘర్షణలో మాజీ సైనికుడు గోళ్ల సుబ్బారావు చెయ్యి విరగగా, భార్య పుల్లమ్మ తలకు తీవ్ర గాయాలయ్యాయి వీరితో పాటు సుబ్బారావు తల్లిదండ్రులకు ఓ మోస్తరు గాయాలయ్యాయి. మరో వైపు గోళ్ల వెంకటరాజుకు, గోళ్ల శేషమ్మ, మరో వ్యక్తికి తలకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు బాధితుల నుంచి వివరాలు నమోదు చేసుకున్నారు. గతంలో కూడా ఇరుకుటుంబాల మధ్య గొడవలు జరిగి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదులు చేసుకున్నట్లు తెలిసింది.

అనుమానాస్పద స్థితిలో 24 గొర్రె పిల్లలు మృతి


మృతి చెందిన గొర్రె పిల్లలు

పొదిలి: అనుమానాస్పద స్థితిలో 24 గొర్రె పిల్లలు మృతి చెందిన సంఘటన మండలంలోని జువ్వలేరులో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. వివరాలు.. సన్నెబోయిన నాగరాజు, సిరిమల్లె కోటేశ్వరరావు మధ్య మెమరీ కార్డు విషయంలో వివాదం తలెత్తింది. ఈ నేపథ్యంలో గొర్రె పిల్లలు చనిపోవడంతో తన గొర్రెల మందపై దాడి చేసి కత్తితో పొడిచి కోటేశ్వరరావు చంపి ఉంటాడని బాధితుడు నాగరాజు ఆరోపిస్తున్నాడు. సన్నెబోయిన రోశయ్యకు చెందిన 8 గొర్రె పిల్లలు, సన్నెబోయిన రామాంజనేయులు 3, సన్నెబోయిన శ్రీను 4, సన్నెబోయిన తిరుపతయ్య 7, దోర్నాల శ్రీనివాసరెడ్డివి 2 గొర్రె పిల్లలు మృతి చెందాయి. ఈ మేరకు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మండల పశు వైద్యాధికారి డాక్టర్ మణిశేఖర్ పంచనామా నిర్వహించారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి

మార్కాపురం టౌన్: రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని మున్సిపల్ డీఈ సుబానీ కోరారు. సోమవారం మెప్మా ఆధ్వర్యంలో పట్టణంలో ఓటుహక్కుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మెప్మా సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మా నమ్మకం నువ్వే జగనన్నా!

- డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి


ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి, పక్కన బూచేపల్లి వెంకాయమ్మ

దర్శి: ఏ గ్రామం వెళ్లినా.. మా నమ్మకం నువ్వే జగనన్న..అని ప్రజలు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనపై హర్షం వ్యక్తం చేస్తున్నారని వైఎస్సార్ సీపీ అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి అన్నారు. లంకోజనపల్లిలో మన ఊరు మన శివన్న కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా హాజరైన జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిలకు దుశ్శాలువాలు, గజమాలలతో ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ హారతులిచ్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ సంక్షేమం- అభివృద్ధి రెండు కళ్లుగా సీఎం వైఎస్ జగన్ పాలన కొనసాగించారని చెప్పారు. అభివృద్ధిలో భాగంగా గ్రామ సచివాలయాలు, హెల్త్ క్లినిక్‌లు, రైతు భరోసా కేంద్రాలు, రోడ్లు, వీధికాలువల నిర్మాణాలు ప్రతి గ్రామంలో జరిగాయన్నారు. సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా అందించడంలో దేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రి మన జగనన్నే అని సగర్వంగా చెప్తున్నామన్నారు. బూచేపల్లి కుటుంబం 20 ఏళ్లుగా దర్శి నియోజకవర్గంలో సేవలందిస్తోందని చెప్పారు. మీరందరూ ఈ ఎన్నికల్లో బూచేపల్లి కుటుంబాన్ని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడాను ప్రతి పేదవారు గమనించారని అన్నారు. పేదలకు ఎటువంటి అవసరం వచ్చినా నేరుగా నా ఇంటికి వచ్చి సమస్య పరిష్కారం చేసుకోవచ్చని చెప్పారు. దర్శి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన కుమారుడు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలకు ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వెంకాయమ్మ విజ్ఞప్తి చేశారు. ఎంపీపీ సుధాఅచ్చయ్య, మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, వైస్ ఎంపీపీలు కొరివి ముసలయ్య, సోము దుర్గారెడ్డి, సర్పంచ్ కొరివి చిన్నకోటయ్య, మాజీ సర్పంచ్ బండి నాగేశ్వరరావు, మల్లెల ఏసోబు, ఎబ్బిలి నరసయ్య, ఎబ్బిలి నరశింహారావు పాల్గొన్నారు.

దేశానికి ఆదర్శంగా నిలిచిన వలంటీర్ల వ్యవస్థ

- ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

కొమరోలు: దేశానికే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రామ వలంటీర్ వ్యవస్థ ఆదర్శంగా నిలిచిందని గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి, మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. మండలంలోని తాటిచెర్ల, దద్దవాడ, ఇడమకల్లు, ముక్తాపురం, రాజుపాలెం గ్రామ పంచాయతీల్లో సోమవారం నాయకులతో ఆయన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కేపీకి గ్రామాల్లో మేళతాళాలతో, పూలమాలలతో ఘన స్వాగతం లభించింది. 5 సంవత్సరాల పాటు ఎటువంటి ఇబ్బంది లేకుండా, ఏ కార్యాలయాల చుట్టూ తిరగకుండా సంతోషంగా సామాన్య ప్రజానీకం జీవితం నడిపారంటే దానికి కారణం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని తెలిపారు. ఒక్క రూపాయి లంచం లేకుండా నేరుగా నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు చేరాయన్నారు. వైఎస్ఆర్ సీపీ నేత కామూరి రమణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వమన్నారు. కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ కామూరి అమూల్య, జెడ్పీటీసీ సారె వెంకటనాయుడు, మండల కన్వీనర్ బోయిళ్ల జనార్దన్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ మోహన్‌రెడ్డి, సర్పంచ్‌లు రమణమ్మ, ఉమాదేవి, దిలీప్, నారాయణరెడ్డి, ఎంపీటీసీలు కామూరి శ్రీనివాసరెడ్డి, రామలక్ష్మమ్మ, ఇడమకల్లు సొసైటీ ప్రెసిడెంట్ ఎదురు శ్రీనివాసరెడ్డి, నాయకులు బంగారు విశ్వరూపం, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు


బోల్తా కొట్టిన బొలెరో వాహనం

బేస్తవారిపేట: స్థానిక జంక్షన్‌లో అమరావతి-వైఎస్సార్ జిల్లా జాతీయ రహదారిపై రెండు వాహనాలు ఢీకొన్న సంఘటన సోమవారం జరిగింది. గుంటూరు నుంచి కూల్‌డ్రింక్స్ లోడుతో బొలెరో వాహనం గిద్దలూరుకు వెళ్తోంది. నంద్యాల నుంచి గుంటూరుకు వెళ్తున్న కారు ఎదురెదురుగా ఫ్లయి ఓవర్ బ్రిడ్జిపై ఢీకొన్నాయి. ఈ సంఘటనలో బొలెరో టైర్ పగిలి, యాక్సిల్ విరిగి పల్టీలు కొట్టింది. కారు అదుపుతప్పి పల్టీలు కొట్టడంతో లోపల బెలూన్‌లు ఓపెన్ అయ్యాయి. కారులోని ముగ్గురు గళ్ల కార్తీక్, బొమ్మ జగదీష్, బోయపాటి బాలవంశీలకు స్వల్ప గాయాలయ్యాయి. రోడ్డుపై అడ్డంగా బోల్తాపడిన వాహనాలతో భీతావహంగా కనపడింది. అదృష్టవశాత్తు ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. హెడ్‌కానిస్టేబుల్ జయరావు సంఘటన స్థలానికి చేరుకుని రోడ్డుపై అడ్డంగా పడిన రెండు వాహనాలను పక్కకు తొలగించే చర్యలు తీసుకున్నారు.

మాట తప్పని నేత సీఎం జగన్

- వైఎస్సార్ సీపీ అభ్యర్థి తాటిపర్తి


శతకోడులో ప్రజలకు అభివాదం చేస్తున్న చంద్రశేఖర్

పుల్లలచెరువు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేయగలిగేవి మాత్రమే చెప్తాడని, చెప్పాడంటే చేసి తీరుతాడని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. ఆయన సోమవారం మండలంలోని అక్కపాలెం, శతకోడు, తెల్లగట్ల, రెంటపల్లి, మానేపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రజలు చంద్రశేఖర్‌కు దారిపొడవునా నీరాజనం పట్టారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ చంద్రబాబు 14 ఎళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసినా గుర్తుంచుకునేలా మంచిపని ఒక్కటైనా చేశాడని ప్రశ్నించారు. జగనన్న ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన్నారు., చంద్రబాబుకు ఓటు వేస్తే మళ్లీ పాతరోజులు వచ్చి ప్రజలు ఇబ్బందులు పడే పరిస్థితి రాకుడదంటే అందరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలన్నారు. శాసనసభ్యుడిగా తనకు, పార్లమెంట్ సభ్యుడిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఫ్యాన్ గుర్తు ఓటు వేసి ఆశీర్వదించాలన్నారు. ఎంపీపీ వెంకటయ్య, జెడ్పీటీసీ వాగ్యానాయక్, సర్పంచ్‌లు కోటిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, జ్యోతి, వైపాలెం సర్పంచ్ అరుణాబాయ్, ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ సుబ్బారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కృష్ణ, రాష్ట్ర ఓసీ సంఘ ఉపాధ్యక్షుడు గోవింద్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు రమణారెడ్డి, ఎంపీటీసీ రాములు, పీఏసీఎస్ డైరెక్టర్ రఘు, సచివాలయ మండల కన్వీనర్ డి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కంభంలో చలివేంద్రం ఏర్పాటు


మజ్జిగ పంపిణీ చేస్తున్న రెడ్ల సంఘ నాయకులు

కంభం: యోగి వేమన రెడ్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కందులాపురం కూడలిలోని చేగిరెడ్డి లింగారెడ్డి కాంప్లెక్స్ ఆవరణలో కూలింగ్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. చలివేంద్రాన్ని ప్రారంభించిన విశ్రాంత ఉపాధ్యాయుడు ఆవుల సుబ్బారెడ్డి మాట్లాడుతూ సంఘం తరఫున వేసవిలో ఏటా చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉగాది పండగను పురస్కరించుకొని కాటంరాజు తిరునాళ్లకు వెళ్లే భక్తుల కోసం కందులాపురం సెంటర్‌లో రెడ్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేసి భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. చేగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, దద్దనాల పరమేశ్వరరెడ్డి, శివ శంకరయ్య, సబ్బసాని సాంబశివారెడ్డి, నారాయణరెడ్డి, ఏరువ కృష్ణారెడ్డి, నాగేశ్వరరెడ్డి, సుబ్బారెడ్డి, ఆదినారాయణ పాల్గొన్నారు.

పేద ముస్లింలకు రంజాన్ కిట్‌ల పంపిణీ


కంభం: దువా చేస్తున్న ముస్లింలు

కంభం: రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని మాజీ వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ సయ్యద్ నజీర్ కుమారుడు సయ్యద్ రఫీ (ఎన్ఆర్ఐ) పేద ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. తమతో పాటు పండగను అందరూ సంతోషంగా జరుపుకోవాలన్న ఉద్దేశంతో పండగకు అవసరమైన నిత్యావసరాలు కిట్‌లుగా తయారు చేసి పేదలకు అందజేశారు. కార్యక్రమంలో పట్టణంలోని ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

200 మందికి రంజాన్ కానుక పంపిణీ


సరుకులు పంపిణీ చేస్తున్న మూసా జానీ

పొదిలి: రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని హబీబుల్లా బేగ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పొదిలిలోని 200 పేద ముస్లిం కుటుంబాలకు నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఏటా మాదిరిగానే రూ.2.50 లక్షల విలువైన కానుకలు పంపిణీ చేస్తున్నట్లు సంస్థ చైర్మన్ కరీముల్లా బేగ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి గౌసియా, కోశాధికారి షబురిన్నీషాబేగం, డాక్టర్ కోటేశ్వరి, అబ్దుల్‌హై, మూసా జాని పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే అన్నా

మార్కాపురం: పట్టణంలో సోమవారం రాత్రి ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే అన్నా రాంబాబు పాల్గొన్నారు. ముస్లింలందరూ రంజాన్ పండుగను ఆనందోత్సాహాలతో, భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్, పార్టీ పట్టణాధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్, ఏఎంసీ డైరెక్టర్ పీఎల్‌పీ యాదవ్, ఏఎంసీ మాజీ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి, టెంపుల్ చైర్మన్ కేశవరావు, కౌన్సిలర్ డాక్టర్ చప్పల్లి కనకదుర్గ, పారిశ్రామికవేత్త తాళ్లపల్లి ప్రసాద్ పాల్గొన్నారు.

దర్శి టీడీపీకి కోలుకోలేని దెబ్బ

- 200 మంది వైఎస్సార్ సీపీలోకి చేరిక


కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బూచేపల్లి శివప్రసాదరెడ్డి

దర్శి: టీడీపీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. ఆ పార్టీకి చెందిన 30 కుటుంబాలు సుమారు 200 మంది ఓటర్లు సోమవారం వైఎస్సార్ సీపీలో చేరారు. 10,11,12 వార్డులకు చెందిన టీడీపీ కార్యకర్తలు, నాయకులు సోమవారం పాశం సురేష్,షేక్ ఖాశీల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన అల్లాభక్షు, షేక్ హుస్సేన్, ఖాశీంలు మాట్లాడుతూ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఇక్కడే నివాసం కట్టుకుని ఉంటున్నారని పేర్కొన్నారు. 20 ఏళ్లుగా దర్శి నియోజకవర్గంలో సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. ఎక్కడా అవినీతి మచ్చలేదన్నారు. అందుకే వైఎస్సార్ సీపీలో చేరుతున్నట్లు తెలియజేశారు. పార్టీలో చేరిన వారిలో అల్లాభక్షు,షేక్ హుస్సేన్, షేక్ ఖాసీం, షేక్‌బాషా, షేక్ అమీర్ బాషా, గౌస్ పీరా, వెంకట్రావు, బోగిశెట్టి కిరణ్, నీలిశెట్టి ఏడుకొండలు, దేవసూత్ శ్రీనునాయక్, రూపుల్ నాయక్, నర్సటి అజయ్, షేక్ బాజీ, ఖాశీ,అబ్దుల్లా, సాయి, ప్రసాద్ చనీలిశెటి రామోహన్ ఉన్నారు.

కాటమరాజు ఆలయంలో ఎమ్మెల్యే అన్నా పూజలు


పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు

మార్కాపురం: ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్దారవీడు మండలంలోని కాటమరాజు ఆలయంలో వైఎస్సార్ సీపీ మార్కాపురం అసెంబ్లీ అభ్యర్థి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు సోమవారం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబుకు బీసీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, ఏఎంసీ డైరెక్టర్ పీఎల్‌పీ యాదవ్ ఆధ్వర్యంలో పాలకమండలి సభ్యులు ఘనస్వాగతం పలికారు.

ప్రజలకు ఎమ్మెల్యే ఉగాది శుభాకాంక్షలు

మార్కాపురం: ఉగాది ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఎమ్మెల్యే అన్నా రాంబాబు ఆకాంక్షించారు. మార్కాపురం నియోజకవర్గంలోని పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలు, అధికారులకు ఉగాది శుభకాంక్షలు తెలిపారు.

చల్లగా చూడయ్యా కాటమరాజుస్వామి

పెద్దారవీడు: చల్లగా చూడయ్య కాటమరాజుస్వామి అంటూ భక్తులతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. మండలంలో గుండంచర్ల పంచాయతీ నల్లమల అడవిలో వెలసిన గంగాభవాని వేనూతల కాటమరాజుస్వామిని దర్శించుకునేందుకు తెలుగు రాష్ట్రాల నుంచి భక్త జనంతో ఆలయం ప్రాంగణం కిక్కిరిసిపోయింది. చల్లగా చూడయ్యా..మమ్మల్ని కరుణించి కాపాడయ్యా అంటూ భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురిపించి జీవాలకు తాగునీరు, పాడి పంటలతో తులనాడేలా ఆశీర్వదించయ్యా అంటూ భక్తులు సాగిలపడ్డారు. దేవతలు స్వామి వారిని పసుపు, కుంకుమ, పట్టువస్త్రాలు, పూలమాలలతో సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. భక్తుల కోలాహలం మధ్య దేవాలయం చుటూ బొల్లావులతో ఊరేగింపుగా చేసుకుంటూ స్వామి సన్నిధిలోకి చేరుకొని స్వామి వారికి నైవేద్యం చెల్లించారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరికలు


టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిన వారితో తాటిపర్తి చంద్రశేఖర్

పుల్లలచెరువు: తెలుగుదేశం పార్టీ నుంచి వైఎస్సార్ సీపీలోకి మండలంలోని పలు గ్రామాల నాయకులు కుల, కార్యకర్తలు భారీగా చేరుతున్నారు. సోమవారం వైఎస్సార్ సీపీ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పార్టీలో చేరగా వారిని పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. నియోజకవర్గ నాయకుడు చిలకా ఇజ్రాయిల్ ఆధ్వర్యంలో పెద్దారవీడు మండలం సానికవరం, ఎనుగుదిన్నెలపాడు గ్రామాలకు చెందిన 35 కుటుంబాలు పార్టీలో చేరాయి. పుల్లలచెరువు మండలం అక్కపాలెం, శతకోడు గ్రామాలకు చెందిన 15 కుటుంబాలు పార్టీలో చేరగా వారిని చంద్రశేఖర్ ఆహ్వానించారు. కొమ్ముల ప్రసాదరావు, ప్రవీణ్,బాబు, కోఠారి నరేష్, కిన్నెర చందు, ఉప్పలపాటి యేసోబు, రవి, సాగర్, మరియబాబు, తిమోతి, కెన్నెర్ పవన్, కొమ్ముల సంతోష్, అలెటి నగేష్, నాగార్జున్, పైడిపోగు రాజేష్, కోఠారి దేవయ్య, పోగులూరి బద్రి, బలుసుపాటి నగేష్, కాటూరి చిన్న యేసోబు, బలుసుపాటి నగేష్, కొమ్ముల చంటి, జాకోబు, చంటి, కటారి రవి, ప్రభాకర్‌లు వైఎస్సార్ సీపీలో చేరారు.

బొల్లావుకు ప్రత్యేక పూజలు


పెద్దారవీడులో బొల్లావును ఊరేగిస్తున్న యాదవులు

పెద్దారవీడు: మండలంలోని గుండంచర్ల, కలనూతల, సుంకేసుల గ్రామాలు బంధువులతో సందడిగా ఉంది. పలు గ్రామాల్లో బొల్లావుకు పూలమాల, వీరతాళ్లతో అలంకరించారు. బొల్లావులకు నైవేద్యం, కాయకార్పూరం సమర్పించారు. ఉగాది వస్తుందంటే యాదవుల ఇంటిళ్లపాది ఆనందంతో మునిగిపోతారు. మధ్యాహ్నం నుంచి గ్రామాల్లో యదవ సోదరులు నెత్తినపెట్టుకున్న బొల్లావు ముందు కొమ్ముబూర ఊదుతూ, తప్పెట్ల మధ్య చుట్టూ తిరుగుతూ సంప్రదాయ నృత్యాలు చేస్తూ ఈలలు, కేరింతలు కొడుతూ ఉంటారు. బొల్లావును ఎత్తుకునేందుకు చిన్న, పెద్ద తేడాలేకుండా పోటీ పడుతూ వీధుల్లో తిరుగుతారు. కుంటుంబ సమేతంగా ఊరి చివర వరకు బొల్లావు ఊరేగింపులో పాల్గొని భక్తులను సంతోషంగా సాగనంపుతారు. అక్కడి నుంచి లారీలు, ఆటోలు, ట్రాక్టర్లు తదితర వాహనాల్లో దేవాలయానికి బయల్దేరతారు.